

భారీ వర్షాలపై రెడ్ అలర్ట్


అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ ప్రతీక్ జైన్

అనంతగిరికి పర్యాటకులు ఎవరూ రావొద్దు

నేడు, రేపు పాఠశాలలకు సెలవు : కలెక్టర్ ప్రతీక్‌జైన్

కంట్రోల్ రూమ్ ఫోన్ నంబర్లు

7995061192, 08416235291

వికారాబాద్, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో రానున్న మూడు రోజుల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున కలెక్టర్ ప్రతీక్ జైన్ రెడ్ అలర్ట్ ప్రకటించారు. బుధవారం కలెక్టరేట్‌లో అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ అత్యవసరమైతే తప్ప ప్రజలు ఇళ్ల నుంచి బయటకు రాకూడదన్నారు. అనంతగిరిలో ట్రెక్కింగ్, బోటింగ్‌ను తాత్కాలికంగా మూసివేస్తున్నట్లు తెలిపారు. పర్యాటకులు ఎవరూ అనంతగిరికి రావొద్దని సూచించారు. అధికారులు హెడ్‌క్వార్టర్స్‌లోనే ఉండాలన్నారు. కంట్రోల్ రూం 24 గంటలు అందుబాటులో ఉండాలన్నారు. ప్రమాదకర ప్రాంతాలను గుర్తించి ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. పురాతన భవనాలను ఖాళీ చేయించాలని ఆదేశించారు. ఎస్పీ నారాయణరెడ్డి మాట్లాడుతూ అధికారులు, సిబ్బంది అందుబాటులో ఉండి లోతట్టు ప్రాంతాల్లో బారికేడ్లు ఏర్పాటు చేయాలన్నారు.

ఉపాధ్యాయులు స్కూళ్లకు హాజరవ్వాలి

జిల్లాలో అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ చేసిన హెచ్చరికల నేపథ్యంలో గురు, శుక్రవారాల్లో పాఠశాలలకు కలెక్టర్ సెలవు ప్రకటించారు. జిల్లాలోని ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలలతో పాటు ప్రైవేట్ పాఠశాలలకు సెలవు ప్రకటించిన

మిగతా 8వ పేజీలో...

18 నుంచి లైసెన్స్‌డ్ సర్వేయర్లకు శిక్షణ

వికారాబాద్, ఆగస్టు 13(ఆంధ్రజ్యోతి): జిల్లాలో రెండో విడత లైసెన్స్ సర్వే సిస్టం కింద ఎంపికైన 128 మంది లైసెన్స్‌డ్ సర్వేయర్ అభ్యర్థులకు శిక్షణ కార్యక్రమాన్ని 18వ తేదీ నుంచి నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ ప్రతీక్‌జైన్ తెలిపారు. శిక్షణకు హాజరయ్యే అభ్యర్థులు తమ ఒరిజినల్ స్టడీ, ధ్రువీకరణ పత్రాలతో పాటు ఒక సెట్ జిరాక్స్ కాపీలు, ఆధార్ కార్డు, కుల ధ్రువీకరణ పత్రాలు, ప్రభుత్వ సివిల్ సర్జన్ ద్వారా ఫిట్‌నెస్ సర్టిఫికెట్లతో మద్గుల్ చిట్టంపల్లిలోని డీపీఆర్‌సీ కేంద్రానికి ఉదయం 10 గంటల వరకు హాజరుకావాలని పేర్కొన్నారు.



నకిలీ హాజరుకు చెక్!

ఉపాధి హామీలో ఈకేవైసీ విధానం

మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో అక్రమాలకు చెక్ పెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. పనులకు వచ్చే కూలీల హాజరు నేషనల్ మొబైల్ మానిటరింగ్ యాప్‌లో నమోదు చేస్తున్నారు. కాగా, కొందరు నకిలీ ఫొటోలు అప్‌లోడ్ చేస్తున్నట్లు ఉన్నతాధికారులు గుర్తించారు. ఈ నకిలీ హాజరుకు అడ్డుకట్ట వేసేందుకు ఈకేవైసీ విధానం అమల్లోకి తీసుకురావాలని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ నిర్ణయించింది. జిల్లా వ్యాప్తంగా 1,32,578 యాక్టివ్ జాబ్‌కార్డులు ఉన్నాయి. అలాగే 2,45,421 మంది కూలీలు యాక్టివ్‌గా పని చేస్తున్నారు.

- యాప్‌లో పాత ఫొటోలు అప్‌లోడ్ చేస్తున్నట్లు గుర్తింపు
- ఇక నుంచి పని ప్రదేశంలో ఉదయం, సాయంత్రం ఫొటోలు తప్పనిసరి
- అక్రమాలకు అడ్డుకట్ట వేసేందుకు చర్యలు
- 15వ తేదీ నుంచి కొత్త విధానం అమలు
- జిల్లాలో 1,32,578 యాక్టివ్ జాబ్ కార్డులు

వికారాబాద్, ఆగస్టు 13(ఆంధ్రజ్యోతి ప్రతినిధి): ఉపాధి హామీ పనులకు హాజరయ్యే కూలీలు నకిలీ హాజరు నమోదు చేసినట్లు ఉన్నతాధికారుల పరిశీలనలో వెలుగులోకి వచ్చింది. పనులకు ఒకరికి బదులుగా మరొకరు హాజరైన ఘటనలతో పాటు ఒకరి ఫొటోలకు బదులుగా మరొకరి ఫొటోలు అప్‌లోడ్ చేసిన ఉదంతాలు వెలుగులోకి వచ్చినట్లు చెబుతున్నారు. క్షేత్ర స్థాయిలో చోటు చేసుకున్న నకిలీ హాజరు నమోదు ఘటనలపై సామాజిక తనిఖీల్లోనూ చర్చకు వచ్చినట్లు తెలుస్తోంది. అక్రమ మార్గాల్లో హాజరు వేసుకుని వేతనం పొందిన వారి నుంచి అధికారులు సొమ్ము రికవరీ చేస్తున్నట్లు సమాచారం. నిరుపేద కూలీలకు ఉపాధి కల్పించేందుకు అమలు చేస్తున్న

మిగతా 8వ పేజీలో...

ఉదయం ఒకటి, సాయంత్రం మరొకటి

కొత్త విధానంలో ఉపాధి హామీ పనులకు హాజరయ్యే కూలీలను ఫీల్డ్ అసిస్టెంట్లు రెండు పర్యాయాలు ఫొటోలు తీస్తారు. ఉదయం పనులకు హాజరయ్యేందుకు వచ్చిన వెంటనే కూలీల ఫొటో ఒకటి తీసి, మరోసారి సాయంత్రం నాలుగు గంటల తర్వాత ఫొటో తీస్తారు. రెండు సార్లు తీసిన ఫొటోలు ఒకే మాదిరిగా ఉంటేనే ఆ కూలీకి వేతనం మంజూరు చేయనున్నారు. లేదంటే వేతనాన్ని నిలిపివేస్తారు. ఈనెల 15వ తేదీ నుంచి ఈకేవైసీ విధానం ద్వారా ఉపాధి హామీ కూలీల హాజరు నమోదు చేసేందుకు ఏర్పాట్లు కొనసాగుతున్నాయి. కొత్త హాజరు విధానం అమలుపై పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ఉన్నతాధికారుల నుంచి జిల్లా అధికారులకు ఇప్పటికే ఆదేశాలు వచ్చినట్లు తెలుస్తోంది. ఉపాధి హామీ పథకం కూలీలకు ఈకేవైసీ విధానం ద్వారా హాజరు ఏ విధంగా నమోదు చేయాలనే విషయమై అవగాహన కల్పించినట్లు సమాచారం.



మేడ్చల్ కలెక్టరేట్‌లో కంట్రోల్ రూం

9492409781 ఫోన్ నంబర్ ఏర్పాటు

మేడ్చల్ కలెక్టర్ మను చౌదరి

నేడు విద్యాసంస్థలకు సెలవు

మేడ్చల్, ఆగస్టు 13(ఆంధ్రజ్యోతి ప్రతినిధి): భారీ వర్షాల నేపథ్యంలో మేడ్చల్ - మల్కాజిగిరి కలెక్టరేట్‌లో కంట్రోల్‌రూం ఏర్పాటు చేసినటు కలెక్టర్ మను చౌదరి తెలిపారు. నేడు, రేపు జిల్లాలో భారీ వర్షాలు కురుస్తాయన్న వాతావరణ శాఖ సూచనల మేరకు జిల్లా యంత్రాంగం అప్రమత్తమైంది. కలెక్టర్ మను చౌదరి అధికారులతో సమీక్షించి పలు సూచనలు చేశారు. కంట్రోల్ రూం ఫోన్ నంబరు 9492409781 ఏర్పాటు చేశామన్నారు. ఈ సేవలు 24 గంటలు అందుబాటులో ఉంటాయన్నారు. జిల్లా , మున్సిపల్ స్థాయిలో అధికారులు తమ తమ కార్యాలయాల్లో అందుబాటులో ఉండాలని ఆదేశించారు.

వర్షాల నేపథ్యంలో..

భారీ వర్షాల నేపథ్యంలో జిల్లాలోని అన్ని ప్రభుత్వ, జెడ్పీ, ఎయిడెడ్, ప్రైవేట్ పాఠశాలలకు నేడు(గురువారం) సెలవు ప్రకటించినట్లు జిల్లా విద్యాధికారి విజయకుమారి బుధవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు.



పింఛన్లు పెంచకపోవడం విచారకరం

అధికార పార్టీ ఇవ్వదు, ప్రతిపక్ష పార్టీ అడగదు

ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ

6


ధ్వజస్తంభ ప్రతిష్ఠాపనలో పూజలు చేస్తున్న తిరుపతిరెడ్డి

రూ.5.6 కోట్లతో ఎకో పార్కు

40 ఎకరాల అటవీ భూమిలో ఏర్పాటు

కాంగ్రెస్ కొడంగల్ ఇన్‌చార్జి తిరుపతిరెడ్డి

బొంరాస్‌పేట్, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి): బొంరాస్‌పేట్ మండలాన్ని అన్నీ విధాలుగా అభివృద్ధి చేసి ఆదర్శ మండలంగా తీర్చిదిద్దేందుకు సీఎం రేవంత్‌రెడ్డి కృషి చేస్తున్నట్లు కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి తిరుపతిరెడ్డి అన్నారు. బుధవారం కడా ప్రత్యేకాధికారి వెంకట్‌రెడ్డి, జిల్లా అటవీశాఖ అధికారి జ్ఞానేశ్వర్‌తో కలిసి మండలంలోని సంగాయిపల్లి గడ్డ అటవీ ప్రాంతంలో ఎకో పార్కు నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఆయన మాట్లాడుతూ పార్కు నిర్మాణం 40 ఎకరాల్లో రూ.5.6కోట్లతో సుందరంగా తీర్చిదిద్దనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేశ్‌రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నర్సిములుగౌడ్, నాయకులు వెంకట్రాములు గౌడ్, అంజిల్‌రెడ్డి, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన

బొంరాస్‌పేట్ మండల కేంద్రంలో బుధవారం శ్రీ అభయాంజనేయస్వామి ధ్వజస్తంభ ప్రతిష్ఠాపనను వైభవంగా నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో తరలి రావడంతో ఆలయ ప్రాంగణం కిక్కిరిసిపోయింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి తిరుపతిరెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ అంబయ్యగౌడ్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

చేపల వేటకు వేళాయె

అలుగుపారిన కొంశెట్టిపల్లి ప్రాజెక్టు



కురుస్తున్న భారీ వర్షాలకు మర్పల్లి మండలంలోని కొంశెట్టిపల్లి ప్రాజెక్టు బుధవారం అలుగు పారింది. అలుగు పారడంతో కొంశెట్టిపల్లి, తుమ్మలపల్లి తదితర గ్రామాలకు చెందిన ప్రజలు చేపలు పడుతూ సందడి చేశారు. అలాగే ప్రాజెక్ట్ అలుగు పారడంపై ఆయకట్టు రైతులు హర్షం వ్యక్తం చేశారు.
-మర్పల్లి, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి):

108 సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

డీఎంహెచ్‌వో లలితాదేవి

మోమిన్‌పేట్/బంట్వారం, ఆగస్టు 13(ఆంధ్రజ్యోతి): 108 వాహన సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్యాధికారి లలితాదేవి సూచించారు. బుధవారం మోమిన్‌పేట్ మండల కేంద్రంలో 108 వాహనాలను ఆమె తనిఖీ చేశారు. ఆమె మాట్లాడుతూ సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. వాహనంలో మందులు, పరికరాలు, రిజిస్టర్లను పరిశీలించారు. అక్కడ 108 వాహన సిబ్బంది నవీన్‌కుమార్, మల్లేశం, డాక్టర్ సుజలజయ్ ఉన్నారు.


వాహనాన్ని తనిఖీ చేస్తున్న లలితాదేవి

మెరుగైన వైద్య సేవలందించాలి

ప్రజలకు మెరుగైన వైద్యం సేవాలు అందించాలని డీఎంహెచ్‌వో లలితాదేవి అన్నారు. బుధవారం బంట్వారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని ఆమె తనిఖీ చేశారు. ఆమె మాట్లాడుతూ వైద్యాధికారులను సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ సందర్భంగా సిబ్బంది హాజరు రిజిస్టర్‌ను తనిఖీ చేశారు. అలాగే అక్కడున్న 108 వాహనాన్ని ఆమె పరిశీలించారు.

నిరంతరం జాగ్రత్తగా ఉండాలి

పోలీసులకు ఎస్పీ నారాయణరెడ్డి సూచన

పరిగి, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి): ఎడతెరపిలేకుండా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో ఏ పరిస్థితులనైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని ఎస్పీ నారాయణరెడ్డి సూచించారు. బుధవారం ఆయన పరిగి డీఎస్పీ కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా డివిజన్‌లో కేసులకు సంబంధించి ఫైళ్లను పరిశీలించారు. ఎస్పీ మాట్లాడుతూ వరదలు, ప్రమాదాల తదితర అత్యవసర పరిస్థితులలో ప్రజల నుంచి వచ్చే ఫోన్ కాల్స్‌కు తక్షణమే స్పందించిన సహాయక చర్యలు చేపట్టాలని సూచించారు. అలాగే పెండింగ్‌లో ఉన్న కేసులను సత్వరమే పూర్తి చేయాలని సూచించారు. కార్యక్రమంలో డీఎస్పీ శ్రీనివాస్, సీఐ శ్రీనివాస్‌రెడ్డి, ఎస్‌ఐలు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎస్పీ నారాయణరెడ్డి

డ్రగ్స్ నిర్మూలనకు ప్రత్యేక చర్యలు

జిల్లా ఆబ్కారీ అధికారి విజయభాస్కర్


డ్రగ్స్ వ్యతిరేక ప్రతిజ్ఞ చేస్తున్న ఎక్సైజ్ అధికారులు

వికారాబాద్, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి): నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం కింద మాదక ద్రవ్యాల నిర్మూలనకు ప్రభుత్వం కట్టుబడి ఉందని జిల్లా మద్య నిషేధ, ఆబ్కారీ అధికారి విజయభాస్కర్ అన్నారు. బుధవారం జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కార్యాలయంలో మాదకద్రవ్యాల వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేశారు. ఆయన మాట్లాడుతూ 2024-25 సంవత్సరానికి గాను మొత్తం 37 కేసుల్లో 244.792కిలోల ఎండు గంజాయి స్వాధీనం చేసుకున్నామన్నారు. ఈ కేసుల్లో 44 మందిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించామన్నారు. డగ్స్ నివారణకు రాష్ట్ర ప్రభుత్వం, ఎక్సైజ్ శాఖ కట్టుబడి ఉందన్నారు. ఇందుకు ప్రజలు కూడా సహకరించాలన్నారు. సమాచారం కోసం 8712658760, 8247687223 నంబర్లకు ఫోన్ చేయాలన్నారు. కార్యక్రమంలో వికారాబాద్ ఎక్సైజ్ సీఐ రాఘవీణ, ఎస్సై వీరాంజనేయులు, జిల్లా టాస్క్‌ఫోర్స్ ఎస్సై ప్రేమ్‌కుమార్‌రెడ్డి, సిబ్బంది, ఇతరులు పాల్గొన్నారు.

మూడుకు చేరిన డెంగీ కేసులు

తాండూరులో అప్రమత్తమైన వైద్యాధికారులు.. చేపట్టిన ముందస్తు జాగ్రత్తలు

తాండూరు, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి): తాండూరు పట్టణంలో డెంగీ కేసుల సంఖ్య 3కు చేరుకుంది. బుధవారం తాజాగా రెండు కేసులు నిర్ధారణ అయ్యాయి. రోజురోజుకు కేసులు పెరుగుతుండటంతో పట్టణ ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. 12వ తేదీన రాజీవ్ కాలనీలో ఒక డెంగీ కేసు నమోదు కాగా, తాజాగా ఇంద్రానగర్ ప్రాంతంలోని గరిబ్ నగర్‌లో రెండు కేసులు నమోదయ్యాయి. స్థానిక పట్టణ ఆరోగ్య కేంద్రం వైద్యురాలు డాక్టర్ మాలశ్రీ ఆధ్వర్యంలో డెంగీ బాధితుల నివాసాలకు వెళ్లి అవగాహన కల్పించారు. అనంతరం పరిసర ప్రాంతాల్లో మందును పిచికారీ చేయించారు. ఈ సందర్భంగా డెంగీ కేసుల కుటుంబ సభ్యులు, పరిసర ప్రజలతో డాక్టర్ మాలశ్రీ మాట్లాడుతూ ఇళ్లలో, పరిసర ప్రాంతాల్లో నీళ్ల నిల్వ ఉండకుండా చూసుకోవాలన్నారు. ఆహారం తీసుకునే ముందు చేతులను శుభ్రంగా కడుక్కోవాలని సూచించారు. అలాగే దోమల లార్వా వ్యాప్తి చెందకుండా చూసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఏఎన్‌ఎంలు, ఆశా వర్కర్లు, మున్సిపల్ జవాన్లు, తదితరులు ఉన్నారు.


ధారూర్: పత్తి పంటలో నిలిచిన వర్షపు నీరు


వికారాబాద్: పట్టణంలో కురుస్తున్న వర్షం

దంచికొట్టిన వాన

రాత్రంతా కుండపోత.. లోతట్టు ప్రాంతాలు జలమయం

నాపరాయి గనుల్లోకి భారీగా వరద నీరు

ధారూరులో 80.0మి.మీ వర్షపాతం నమోదు

వికారాబాద్/నవాబుపేట/ధారూరు/బషీరాబాద్/పరిగి, ఆగస్టు 13(ఆంధ్రజ్యోతి): భారీ వర్షాలు ఉమ్మడి జిల్లాను ముంచెత్తాయి. అప్పుడప్పుడు గ్యాప్ ఇస్తూ.. వరుణుడు దుమ్మురేపుతున్నాడు. బుధవారం మధ్యాహ్నం నుంచి రాత్రి వరకు ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షానికి లోతట్టు ప్రాంతాలన్నీ జలమంగా మారాయి. పలు ప్రాంతాల్లో కురిసిన కుండపోత వర్షానికి ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. రోడ్లన్నీ చెరువులను తలపించాయి. రోడ్లపై నీరు చేరడంతో ట్రాఫిక్ అంతరాయం కలిగింది. వాగులు వంకలు ఉధృతంగా ప్రవహిస్తున్నారు. చెరువులు, చెక్‌డ్యాంలు అలుగు పారుతున్నాయి. వికారాబాద్ జిల్లా ధారూరులో 80.0మి.మీ, పరిగి 76.5మి.మీ, వికారాబాద్ 67.5మి.మీ, దోమ 72.5మి.మీ, పూడూరు 70.8మి.మీ, బొంరాస్‌పేట్ 42.3మి.మీ, పెద్దేముల్ 42.0మి.మీ, యాలాల్ 38.0మి.మీ, తాండూరు 36.5 మి.మీ, నవాబ్‌పేట్ 35.5మి.మీ, మోమిన్‌పేట్ 30.0మి.మీ, చౌడాపూర్ 29.8మి.మీ, కులకచర్ల 21.0మి.మీ చొప్పున వర్షపాతం నమోదైంది. వాతావరణ శాఖ హెచ్చరించినట్లుగానే వికారాబాద్ జిల్లా కేంద్రంలో బుధవారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. కాసేపటి తర్వాత చిన్న చినుకులు (ముసురు) కురుస్తుండడంతో ప్రజలు ఇళ్లకే పరిమితమయ్యారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అవసరమైతే తప్ప బయటకు రావొద్దని అధికారులు సూచించారు. ఐదు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు చెరువు, కుంటలు జలకళను సంతరించుకున్నాయి. బుధవారం నవాబుపేట మడంలంలో భారీ వర్షం కురిసింది. ఏక్‌మామిడి గ్రామ సమీపంలోని

మిగతా 8వ పేజీలో...


పరిగి: పట్టణంలోని హైవే రోడ్డుపై నిలిచిన వరద

బీజేపీతోనే దేశాభివృద్ధి

మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్



నారపల్లిలో తిరంగా ర్యాలీలో ఎంపీ ఈటల రాజేందర్

ఘట్‌కేసర్ రూరల్/ఘట్‌కేసర్, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి): బీజేపీతోనే దేశాభివృద్ధి సాధ్యమని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. పోచారం మున్సిపాలిటీ, కొర్రెములలో బుధవారం బీజేపీ మండలశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన హర్ ఘర్ తిరంగా జెండా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా ఈటల మాట్లాడుతూ బీజేపీతోనే దేశం సురక్షితంగా ఉందని, ప్రధాని మోదీ సారథ్యంలో దేశం ప్రపంచంలోనే అగ్రగామిగా నిలుస్తుందన్నారు. భారతమాతాకీ జై అంటూ నినాదాలు చేశారు. స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు బుద్ధి శ్రీనివాస్, బిక్కు నాయక్, మాజీ ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి, కాలేరు రామోజీ, మాజీ ఎంపీటీసీ సభ్యురాలు కొమ్మిడి శోభారాణి, మండల అధ్యక్షుడు బసవరాజుగౌడ్, ప్రధాన కార్యదర్శి పోలు భాస్కర్‌గౌడ్, రాజారమేష్ పాల్గొన్నారు. అలాగే పోచారం మున్సిపాలిటీ పరిధిలోని వెంకటాద్రి టౌన్‌షిప్ నుంచి నారపల్లి వరకు నిర్వహించిన తిరంగా ర్యాలీలో ఏనుగు సుదర్శన్‌రెడ్డి, విక్రంరెడ్డి, బిక్కునాయక్, పాల్గొన్నారు.

మర్పల్లి మండల కేంద్రంలో..

మర్పల్లి: మండల కేంద్రంలో బుధవారం బీజేపీ ఆధ్వర్యంలో తిరంగా యాత్ర నిర్వహించారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు రాజశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం బసవేశ్వర విగ్రహం వద్దకు చేరుకొని ఆయన మాట్లాడారు. ప్రతీ పౌరుడు దేశభక్తిని అలవర్చుకోవాలన్నారు. ప్రతీ ఒక్కరూ సగర్వంగా ఇంటిపై జాతీయ జెండాను ఆవిష్కరించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రామేశ్వర్‌రెడ్డి, నాయకులు యాదవ్‌రెడ్డి, శ్రీమంత్‌కుమార్, మహేశ్వరీమహేశ్, యాదయ్య, శ్రీకాంత్, మధు, శివ, గణేశ్, నగేశ్, మహేందర్ రెడ్డి, శేఖర్, గోపాల్, సునీల్, సుభాష్, మనోహర్ పాల్గొన్నారు.

నేడు షాబాద్‌లో హర్ ఘర్ తిరంగా ర్యాలీ

షాబాద్: దేశభక్తిని చాటిచెప్పే హర్‌ఘర్ తిరంగా ర్యాలీని నేడు(గురువారం) చేపడుతున్నామని మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ప్రభాకర్‌రెడ్డి అన్నారు. బుధవారం షాబాద్‌లో కార్యకర్తల సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ దేశభక్తిని చాటిచెప్పడానికి, త్రివర్ణపతాకానికి వం దనం చేయడానికి బీజేపీ ఆధ్వర్యంలో మహాతి రంగాయాత్రనుషాబాద్‌లో ఉదయం 9గంటలకు నిర్వహిస్తున్నామన్నారు. ప్రతిఒక్కరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి జి.వెంకట్‌రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి శ్రీధర్‌రెడ్డి, స్వచ్ఛభారత్ సెల్ రాష్ట్ర కన్వీనర్ రాము, మద్దూరి మాణయ్య, హరీష్, శేఖర్, బీజేవైఎం మండలాధ్యక్షుడు మహేష్, కిరణ్, రవిగౌడ్, నారాయణ పాల్గొన్నారు.


మర్పల్లిలో ర్యాలీ నిర్వహిస్తున్న బీజేపీ నాయకులు


మాట్లాడుతున్న మంద కృష్ణ మాదిగ

పింఛన్లు పెంచకపోవడం విచారకరం

● అధికార పార్టీ ఇవ్వదు, ప్రతిపక్ష పార్టీ అడగదు
● ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ

ఘట్‌కేసర్, ఆగస్టు13(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో దివ్యాంగులు, వృద్ధులు, వితంతువుల పింఛన్లను పెంచకుండా సీఎం రేవంత్‌రెడ్డి మోసగిస్తున్నాడని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ ఆరోపించారు. బుధవారం ఘట్‌కేసర్‌లో జరిగిన మేడ్చల్, ఉప్పల్ నియోజకవర్గస్థాయి మహాగర్జన సన్నాహక సదస్సుకు హాజరై మాట్లాడారు. అధికార, ప్రతిపక్ష పార్టీలు పేదలను పట్టించుకోవడం లేదన్నారు. అధికార పార్టీ ఇవ్వదు, ప్రతిపక్ష పార్టీ అడగదు అని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో ఆరోగ్య శ్రీ రావడంలో ఎమ్మార్పీఎస్ కృషి ఎంతో ఉందన్నారు. దివ్యాంగులకు రూ.4 వేల నుంచి రూ.6 వేలు, వృద్ధులు, వితంతువులు ఇతర పింఛన్లను రూ.2 వేల నుంచి రూ.4 వేలకు పెంచాలని డిమాండ్ చేశారు. వచ్చే నెల 3న నగరంలో నిర్వహించే బహిరంగ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

తాండూరు రూరల్, ఆగస్టు 13(ఆంధ్రజ్యోతి): మండలంలోని ఖాంజాపూర్ గ్రామానికి చెందిన పార్వతమ్మ రెండు నెలల క్రితం గుండెపోటుతో హైదరాబాద్‌లోని బంజారాహిల్స్ కేర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతోంది. ఈ మేరకు ప్రభుత్వ చీఫ్ విప్ మహేందర్‌రెడ్డి బుధవారం పార్వతమ్మ కుటుంబానికి రూ.60వేల విలువ గల సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడం తమబాధ్యత అన్నారు. శివకుమార్, వీరేశం ఉన్నారు.

స్వయం ఉపాధితో ఆర్థికంగా ఎదగాలి

దోమ, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి): మహిళలు స్వయం ఉపాధితో ఆర్థికంగా ఎదగాలని పరిగి మాజీ ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని బడెంపల్లి గ్రామంలో ప్లేట్ల తయారీ కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా యజమానురాలు జ్యోతి మాట్లాడుతూ మహేశ్‌రెడ్డి ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో చేసిన సహకారంతో తనకు యునిట్ మంజూరైందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సుజనాదామోదర్‌రెడ్డి, సర్పంచ్‌ల సంఘం మండల మాజీ అధ్యక్షుడు రాజీరెడ్డి, సొసైటీ మాజీ చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ మల్లేశం, కొప్పుల కౌశిక్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గోపాల్‌గౌడ్ పాల్గొన్నారు.

సుప్రీం తీర్పు కాంగ్రెస్‌కు చెంపపెట్టు

మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్

వికారాబాద్, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి): సుప్రీం కోర్టు తీర్పు కాంగ్రెస్ ప్రభుత్వానికి చెంప పెట్టు అని మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు మెతుకు ఆనంద్ అన్నారు. గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీలుగా ఎన్నికైన ప్రొఫెసర్ కోదండరాం, అలీఖాన్‌ల నియామకం రద్దు చేస్తూ సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నామన్నారు. తమ అభ్యర్థిత్వాన్ని గవర్నర్ వ్యతిరేకించడం, ప్రొఫెసర్ కోదండరాం, అలీఖాన్‌లను నియమించడాన్ని సవాల్ చేస్తూ ఉద్యమకారులు, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు దాసోజు శ్రవణ్ పిటిషన్ దాఖలు చేయడంలో గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీలుగా ఎన్నికైన ప్రొఫెసర్ కోదండరాం, అలీఖాన్‌ల నియామకం రద్దు చేస్తూ సుప్రీం కోర్టు సంచలన తీర్పు ఇచ్చిందని పేర్కొన్నారు.

అగ్రనేతల అరెస్ట్‌పై ఎన్ఎస్‌యూఐ భగ్గు

కడ్తాల్, ఆగస్టు 13(ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, మల్లిఖార్జున్ ఖర్గే, ప్రియాంక గాంధీ, ఇండియా కూటమి ఎంపీల అరెస్ట్‌పై కాంగ్రెస్ ఎన్ఎస్‌యూఐ, యువజన కాంగ్రెస్ నాయకులు భగ్గుమన్నారు. కడ్తాల మండల కేంద్రంలో బుధవారం ఎన్ఎస్‌యూఐ మండల ఇన్‌చార్జి గంట ప్రవీణ్ ఆధ్వర్యంలో పెద్దఎత్తున నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. బస్టాండ్ కూడలిలో హైదరాబాద్-శ్రీశైలం జాతీయ రహదారిపై నిర్వహించిన ఆందోళన కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. బీజేపీ, ప్రధాని మోదీకి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం మోదీ దిష్టిబొమ్మను దహనం చేశారు. యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి క్యామ రాజేశ్, నియోజకవర్గ ఉపాధ్యక్షుడు షాబోద్దీన్‌లు మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం అప్రజాస్వామికంగా వ్యవహరిస్తుందని మండిపడ్డారు. బోసు రవి, పవన్, దర్శన్, క్రాంతి, ఆకాశ్, మహి, విజయ్, ప్రవీణ్‌గౌడ్, చరణ్, శ్రీకాంత్, సందీప్, రమేశ్, నరేశ్, శ్రీను పాల్గొన్నారు.

అధికారులు అప్రమత్తంగా ఉండాలి

కేశంపేట, ఆగస్టు 13(ఆంధ్రజ్యోతి): జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున కేశంపేట మండలాధికారులు అప్రమత్తంగా ఉండాలని ఇన్‌చార్జి ఎంపీడీవో కిష్టయ్య సూచించారు. బుధవారం మండల పరిషత్ సమావేశ మందిరంలో మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. అధికారులు 24గంటలు అందుబాటులో ఉండాలని చెప్పారు. తహసీల్దార్ ఆజంఅలీ, ఏవో శిరీష, ఇన్‌చార్జి ఎంఈవో చంద్రశేఖర్, పీఆర్ఏఈ నర్సింగ్‌రావు, ఇరిగేషన్ ఏఈ గీత, ట్రాన్స్‌కో ఏఈ ఈశ్వర్, ఏపీవో అజీజ్ అహ్మద్, అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు దివ్యాసింగ్, శమంతకమణి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మల్లారెడ్డి

విద్యార్థులు పట్టుదలతో చదవాలి

ఘట్‌కేసర్ రూరల్, ఆగస్టు13(ఆంధ్రజ్యోతి): విద్యార్థులు పట్టుదలతో చదివితేనే భవిష్యత్తు బాగుంటుందని నల్ల మల్లారెడ్డి విద్యాసంస్థల అధినేత నల్ల మల్లారెడ్డి అన్నారు. పోచారం మున్సిపాలిటీ దివ్యనగర్‌లోని నల్ల మల్లారెడ్డి ఇంజినీరింగు కళాశాలలో బుధవారం బీటెక్ మొదటి సంవత్సరం విద్యార్థులకు ఓరియెంటేషన్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు సమాజంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా పరిశోధనలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. సమయాన్ని వృథా చేసుకోవద్దని, అవకాశాలను అందిపుచ్చుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కళాశాల చైర్మన్ కేతిరెడ్డి సంధ్యావళి, డైరెక్టర్ నల్ల దివ్య, కార్యదర్శి నల్ల స్నేహ, ప్రిన్సిపల్ ఎంఎన్‌వీ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

గిరిజనుల జీవన ప్రమాణాలను మెరుగుపర్చాలి



మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ సుధీర్

వికారాబాద్, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి): గిరిజనుల జీవన ప్రమాణాలు మెరుగుపరిచే దిశగా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అదనపు కలెక్టర్ సుధీర్ అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లో ఆది కర్మయోగి అభియాన్‌లో భాగంగా గిరిజనుల అభివృద్ధికి చేపట్టాల్సిన అంశాలపై ఓరియంటేషన్ వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లాలోని 31 గ్రామ పంచాయతీల్లో గిరిజనులకు మౌలిక సదుపాయాలు కల్పించడంతోపాటు సంక్షేమ ఫలాలు అందించాలన్నారు. గిరిజనుల అవసరాలను గుర్తించేందుకు క్షేత్రస్థాయిలో పర్యటించాలన్నారు. జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కమలాకర్‌రెడ్డి, డీపీవో జయసుధ, డీఈవో రేణుకాదేవి, డీడబ్ల్యూవో కృష్ణవేణి, మిషన్ భగీరథ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు రవి, చల్మారెడ్డి, జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ బుచ్చిబాబు పాల్గొన్నారు.

'అమృత్' పనుల్లో వేగం పెంచాలి



పనులను పరిశీలిస్తున్న పబ్లిక్ హెల్త్ డీఈ సాజిద్

తాండూరు, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి): తాండూరు మున్సిపల్ పరిధిలో చేపడుతున్న అమృత్ 2.0 పనుల్లో వేగం పెంచాలని పబ్లిక్ హెల్త్ డీఈ సాజిద్ ఆదేశించారు. బుధవారం తాండూరు పట్టణంలో పూర్తి స్థాయిలో తాగు నీటిని అందించేందుకు రూ.27 కోట్లతో చేపట్టిన పనులను, తాగు నీటి ట్యాంకులు, చిలుక వాగు డ్రైన్ పనులను పరిశీలించారు. రూ.16 కోట్లతో చేపడుతున్న చిలుక వాగు డ్రైన్ నిర్మాణ పనుల వివరాలు తెలుసుకున్నారు. ట్యాంకుల నిర్మాణానికి కావాల్సిన సామగ్రి వెంటనే సరఫరా చేసేలా చూస్తామి న్నారు. ఆయన వెంట ఏఈ ఉదయ్ కుమార్, మున్సిపల్ ఏఈ ఖాజా, తదితరులు ఉన్నారు.

విద్యార్థుల ప్రతిభ



విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందిస్తున్న కృష్ణంరాజు

కొడంగల్, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి): ఇండియన్ టాలెంట్ ఒలంపియాడ్ పరీక్షలో కొడంగల్ పట్టణంలోని నవీన ఆదర్శ పాఠశాల విద్యార్థులు సత్తా చాటారు. బుధవారం యూత్ కాంగ్రెస్ జాతీయ కార్యదర్శి కృష్ణంరాజు చేతుల మీదుగా స్టేట్ టాపర్‌గా నిలిచిన యశ్వంత్‌తో పాటు ప్రతిభ కనబర్చిన విద్యార్థులు వరుణ్, రిషి, లక్కీ, శ్రీచరణ్, సాహితి, విశాల, బిలాల్‌కు మెడల్స్, ప్రశంసాపత్రాలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడలు, పోటీ పరీక్షల్లో సత్తా చాటాలన్నారు. కార్యక్రమంలో వెంకటయ్య, ప్రిన్సిపాల్ నరేశ్‌రాజ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వరద ముంపునకు పరిష్కారం చూపాలి



అధికారులతో చర్చిస్తున్న ప్రత్యేకాధికారి సుదర్శనం

బషీరాబాద్, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి): వరద ముంపునకు గురైన జీవన్గి గ్రామం ఎస్సీ కాలనీని మండల ప్రత్యేకాధికారి సుదర్శనం బుధవారం పరిశీలించారు. వరద బాధితులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. సహాయక చర్యలపై ఏఎంసీ చైర్మన్ మాధవరెడ్డి, మాజీ వైస్ చర్మన్ మాణిక్‌రెడ్డితో చర్చించారు. వరద నుంచి శాశ్వత పరిష్కారం చూపాలన్నారు. ఆయనవెంట తహసీల్దార్ షాహీదాబేగం, ఎంపీవో విజయ్‌కుమార్, విజయకుమారి, సీనియర్ అసిస్టెంట్ శేర్‌ఖాన్, ఉపాధిహామీ ఈసీ నర్సింహారెడ్డి, కార్యదర్శి ప్రకాష్ ఉన్నారు.

బాధిత కుటుంబాలకు చేయూత

జీవన్గి ఎస్సీ కాలనీలో వరద ముంపునకు అవస్థలు పడుతున్న బాధిత కుటుంబాలకు బీవీజీ ఫౌండేషన్ చేయూతనందించింది. ఆ సంస్థ ప్రతినిధులను గ్రామానికి పంపించి ఏఎంసీ చైర్మన్ జి.మాధవరెడ్డి, మాజీ వైస్ చైర్మన్ మాణిక్‌రెడ్డి చేతులమీదుగా నిత్యావసర సరకులు అందజేశారు. కార్యక్రమంలో సునీల్‌ప్రసాద్, శ్రీకాంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మొక్కల సంరక్షణకు చొరవ చూపాలి


నవాబుపేట, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి): నర్సరీల్లో మొక్కల సంరక్షణకు చొరవ చూపాలని అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ హర్ష్‌చౌదరి అన్నారు. బుధవారం నవాబుపేట మండలంలోని వట్టిమీనపల్లి, నవాబుపేట గ్రామాల్లో నర్సరీలను పరిశీలించారు. మొక్కల వివరాలను పంచాయతీ కార్యదర్శులను అడిగి తెలుసుకున్నారు. ఎంపీడీవో అనురాధ, ఏపీవో లక్ష్మీదేవి, ఎంపీవో విజయ్‌కుమార్, ఈసీ జ్యోతి, టీఏలు ఉన్నారు.



నర్సరీలో రికార్డును పరిశీలిస్తున్న అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ హర్ష్‌చౌదరి

సైన్ పెట్టి.. ఏంచక్కా డుమ్మా కొట్టి!

ధారూరు పశువైద్యశాల సిబ్బంది తీరు.. చర్యలు తీసుకుంటామన్న జిల్లా పశుసంవర్ధక అధికారి





మూసి ఉన్న ధారూరు పశు వైద్యశాల, ఆసుపత్రిని తనిఖీ చేస్తున్న జిల్లా పశుసంవర్ధక అధికారి

ధారూరు, ఆగస్టు 13(ఆంధ్రజ్యోతి): ధారూరు పశు వైద్యశాల వైద్యాధికారి, సిబ్బంది హాజరు రిజిష్టర్‌లో సంతకాలు పెట్టి విధులకు డుమ్మా కొట్టారు. దీంతో పశువైద్యశాలకు తాళం పడింది. పశువులకు వైద్యం చేసేవారు లేక బుధవారం పశువులతో వచ్చిన రైతులు ఎదురుచూసి వెళ్లిపోయారు. విషయం తెలుసుకున్న జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ సదానందం ఆస్పత్రిని తనిఖీ చేశారు. హాజరు రిజిస్టర్‌ను పరిశీలించి ఇన్‌చార్జి పశువైద్యాధికారి కుమారస్వామి, సిబ్బంది సంతకాలు పెట్టి విధులకు డుమ్మా కొట్టినట్టు గుర్తించారు. వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. ధారూరుకు చెందిన ఓ రైతు ఎద్దుకు వచ్చిన గేదెను, లక్ష్మీనగర్ తండాకు చెందిన మరో రైతు మేకలను వైద్యం చేయించడానికి పశువైద్యశాలకు వచ్చారు. వీరితో పాటు గట్టేపల్లి, రుద్రారం, డీకే తండాకు చెందిన కొంత మంది రైతులు కూడా పశువులకు తీసుకువచ్చారు. అప్పటికే ఇన్‌చార్జి పశు వైద్యాధికారి కుమారస్వామి, సిబ్బంది తాళం వేసి వెళ్లిపోయారు. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు ఎవరూ రాకపోవటంతో ఆందోళన వ్యక్తం చేశారు.

రెండు నెలల్లో పూర్తి నివేదిక ఇవ్వాలి

తాండూరు రిజిస్ట్రేషన్ అధికారులకు హైకోర్టు ఆదేశం

తాండూరు, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి): చించోళి రోడ్డు మార్గంలో సర్వే నం.122లో డబుల్ రిజిస్ట్రేషన్లు, లేని భూమికి జరిగిన క్రయ విక్రయాలపై విచారణ జరిపి రెండు నెలల్లో పూర్తి స్థాయి నివేదికను అందించాలని హైకోర్టు రిజిస్ట్రేషన్ శాఖను ఆదేశించింది. ఈ స్థలంపై బహుళ యజమాన్య హక్కులు సృష్టించారని, నకిలీ పత్రాలు తయారు చేసి అదనపు భూమిని విక్రయించారని పేర్కొంటూ మద్దెల విజయ్‌కుమార్‌రెడ్డి స్టాంప్‌లు, రిజిస్ట్రేషన్ శాఖ, కమిషనర్, ఇన్‌స్పెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. సమాచార హక్కు చట్టం కింద వివరాలను కోరాడు. ఈ విషయంలో అధికారుల నుంచి ఎలాంటి స్పందన రాకపోవడంతో హైకోర్టును ఆశ్రయించాడు. 3,025 చదరపు గజాల భూమిని అక్రమంగా 3,472 చదరపు గజాలుగా చేసి విక్రయించారని రిట్‌లో పేర్కొన్నారు. సర్వే నం.122లో తమ కుటుంబానికి చెందిన 1200 గజాల స్థలంను కబ్జా చేశారని ఆరోపించారు. ఈ విషయాన్ని మున్సిపల్ కమిషనర్ దృష్టికి తీసుకురాగా పట్టించుకోకుండా తమ స్థలంలో సంజీవరావు అనే వ్యక్తికి అగమేఘాలపై కమిషనర్ అనుమతులు జారీ చేశారని ఆరోపించారు. ఈ విషయంలో ఉన్నతాధికారులు విచారణ చేసి తగు చర్యలు తీసుకోవాలని విజయ్‌కుమార్‌రెడ్డి కోరారు.

సీపీఎస్ రద్దుకు మహాధర్నా

చేవెళ్ల, ఆగస్టు 13(ఆంధ్రజ్యోతి): సీపీఎస్ రద్దు చేయకుంటే సెప్టెంబరు ఒకటిన పీఆర్టీయూ ఆధ్వర్యంలో మహాధర్నా చేస్తామని ఆ యూనియన్ జిల్లా అధ్యక్షుడు సామల మహేందర్‌రెడ్డి తెలిపారు. బుధవారం పీఆర్టీయూ చేవెళ్ల మండలాధ్యక్షుడు పడాల దయానందం, ప్రధాన కార్యదర్శి రాజశేఖర్, గౌరవాధ్యక్షుడు నరసింహారెడ్డిల ఆధ్వర్యంలో చేవెళ్ల మండలంలోని చేవెళ్ల, మల్కాపూర్, గుండాల, తదితర గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో పీఆర్టీయూ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. సెప్టెంబరు 1న ఇందిరాపార్క్ వద్ద పదివేల మందితో ఎమ్మెల్సీ శ్రీపాల్‌రెడ్డి నాయకత్వంలో మహాధర్నా చేయనున్నట్లు తెలిపారు. ఇన్‌చార్జి ఎంఈవో పురందాస్, ప్రధానోపాధ్యాయులు తదితరులు ఉన్నారు.



సభ్యత్వ నమోదు చేస్తున్న నాయకులు

రాహుల్‌గాంధీది ఓట్ల రాజకీయ రాద్ధాంతం



సమావేశంలో మాట్లాడుతున్న శ్రీవర్ధన్‌రెడ్డి

షాద్‌నగర్ అర్బన్, ఆగస్టు 13(ఆంధ్రజ్యోతి): భారత ప్రధానిగా నరేంద్రమోదీ సాధిస్తున్న విజయాలను చూసి తట్టుకోలేకపోతున్న కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీ ఓట్ల చౌర్యం అంటూ రాద్ధాంతం చేయడం సరికాదని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్‌రెడ్డి, అందె బాబయ్యలు అన్నారు. షాద్‌నగర్‌లో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఒక చాయ్‌వాలాగా జీవితాన్ని ప్రారంభించి, బడుగు బలహీన వర్గాలకు దగ్గరై మూడోసారి ప్రధానిగా విజయాలు సాధిస్తూ, ప్రపంచ ప్రఖ్యాతి గాంచుతుంటే కాంగ్రెస్ పార్టీ ఓర్వలేకపోతున్నదన్నారు. పాకిస్థాన్‌కు, ఆ దేశానికి మద్దతు ఇస్తున్న అమెరికాకు మేలు జరిగేలా రాహుల్ గాంధీ మాట్లాడుతూ దేశ ప్రతిష్టను దిగజారుస్తున్నారని ఆరోపించారు. మోదీని విమర్శించే స్థాయి షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు లేదని, నియోజక వర్గ ప్రజలకు ఇచ్చిన వాగ్దానం ప్రకారం లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్‌ను నిర్మించాలని డిమాండ్ చేశారు. భూపాలాచారి, ప్యాట అశోక్, చెట్ల వెంకటేష్, ప్రశాంత్, వంశీకృష్ణ, ఎం.మురళి, హరిభూషన్ పటేల్, పి.ప్రశాంత్‌ముదిరాజ్ పాల్గొన్నారు.

ధారూరులో మీసేవ కేంద్రం సీజ్

ధారూరు, ఆగస్టు 13(ఆంధ్రజ్యోతి): ధారూరులోని మీ సేవ కేంద్రంలో దరఖాస్తుదారుల నుంచి అధిక రుసుము వసూలు చేస్తున్నారని అందిన ఫిర్యాదు పై తహసీల్దార్ సాజిదా బేగం విచారణకు ఆదేశించారు. ఈ మేరకు ఆర్ఐ దేవేందర్‌రెడ్డి బుధవారం మీ సేవ కేంద్రాన్ని తనిఖీ చేసి విచారణ జరిపారు. దరఖాస్తుదారుల నుంచి నిర్వాహకులు అధికంగా డబ్బులు వసూలు చేస్తున్నట్లు నిర్ధారణ కావడంతో ఆర్ఐ మీ సేవ కేంద్రాన్ని సీజ్ చేసి విచారణ నివేదికను తహసీల్దార్‌కు అందజేశారు.

సీపీఐ మహాసభలను జయప్రదం చేయాలి

శంకర్‌పల్లి, ఆగస్టు 13(ఆంధ్రజ్యోతి): భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర నాలుగో మహాసభలను విజయవంతం చేయాలని సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు రామస్వామి పిలుపునిచ్చారు. శంకర్‌పల్లి పట్టణంలోని అతిథిగృహంలో బుధవారం సీపీఐ మండల కార్యదర్శి సుధీర్ ఆధ్వర్యంలో మహాసభల పోస్టర్‌ను ఆయన విడుదల చేశారు. సీపీఐ వందేళ్ల వార్షికోత్సవం సందర్భంగా ఈనెల 19 నుంచి 22 వరకు మేడ్చల్ జిల్లాలోని షాపూర్‌నగర్‌లో మహాసభలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యకర్తలు, అభిమానులు పెద్దఎత్తున హాజరై విజయవంతం చేయాలని కోరారు. ప్రభులింగం, సత్యనారాయణ, మంజుల, మల్లేషం, జంగయ్య పాల్గొన్నారు.



పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఆచారి

వైఫల్యాలను ఎత్తిచూపితే తట్టుకోలేకపోతున్న ఎమ్మెల్యే కసిరెడ్డి

- ఎన్‌బీసీ మాజీ సభ్యుడు తల్లోజు ఆచారి

ఆమనగల్లు, ఆగస్టు 13(ఆంధ్రజ్యోతి): హామీల అమలు, ప్రజా సమస్యలను ప్రజల పక్షాన, విపక్ష పార్టీ నాయకుడిగా తాను ప్రస్తావించడం తప్పేంటని ఎన్‌బీసీ మాజీ సభ్యుడు, బీజేపీ రాష్ట్ర నాయకుడు తల్లోజు ఆచారి స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డిని ప్రశ్నించారు. అధికార పార్టీలో ఉండి అభివృద్ధి సాధించలేకపోయిన ఎమ్మెల్యే కసిరెడ్డి తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. ఆమనగల్లు పట్టణంలో బుధవారం విలేకరుల సమావేశంలో ఆచారి మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టి 20 నెలలు కావొస్తున్నా సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికలకుముందు ఇచ్చిన హామీలు అమలు కాలేదని, స్థానిక సమస్యలను ఎమ్మెల్యే కసిరెడ్డి పట్టించుకోవడం లేదని, ప్రశ్నిస్తే తనకు సంస్కారం లేదని, సహనం కోల్పోయి మాట్లాడుతున్నానని పేర్కొనడం సరికాదన్నారు. ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలో మెరుగైన తాగునీటి సరఫరా కోసం కేంద్ర ప్రభుత్వం అమృత్ 2.0 పథకం కింద రెండేళ్ల క్రితం రూ.32 కోట్లు మంజూరుచేస్తే సకాలంలో పనులు చేపట్టకుండా ఎమ్మెల్యే నిర్లక్ష్యంగా వ్యవహరించారని ఆరోపించారు. ఆమనగల్లులో పాలిటెక్నిక్ కళాశాల ఎందుకు ప్రారంభించలేదని, రూ.10కోట్లతో వృత్తి నైపుణ్య కేంద్రాన్ని ఏర్పాటు చేస్తామని రేవంత్‌రెడ్డి ప్రకటించి ఏడాదైనా ఏర్పాటుకు కసిరెడ్డి ఏనాడూ చొరవ తీసుకోలేదన్నారు. తమ గ్రామం ఖానాపూర్‌కు డబుల్ రోడ్డు వేయించుకున్న కసిరెడ్డికి జంగారెడ్డిపల్లి-చంద్రాయన్‌పల్లి పాడైన రోడ్డుపై ప్రజలు పడుతున్న కష్టాలు కనబడడం లేదా? అని ప్రశ్నించారు. ఆమనగల్లు మండలంలోని పోలెపల్లి-ఆకుతోటపల్లి, ముద్విన్-ఆకుతోటపల్లి, కర్కల్‌పహాడ్- చరికొండ, పోలెపల్లి రోడ్లు చేపట్టడానికి చేతులు రాలేదా అని మనసొప్పలేదా అని అన్నారు. కండె హరిప్రసాద్, బీజేపీ నియోజకవర్గ కో-కన్వీనర్ నర్సింహ, బీజేపీ కడ్తాల మండలాధ్యక్షుడు మహేశ్, పాల్గొన్నారు.

విద్యా వ్యవస్థను గాలికొదిలేసిన కాంగ్రెస్



ఉపాధ్యాయులతో మాట్లాడుతున్న సబితారెడ్డి

మహేశ్వరం, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి): విద్యా వ్యవస్థను కాంగ్రెస్ ప్రభుత్వం గాలికొదిలేసిందని పట్టించిందని, బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ పాఠశాలల్లో కార్పొరేట్ స్థాయిలో సౌకర్యాలు కల్పించి నాణ్యమైన విద్యతో పాటు పౌష్టికాహారం అందించామని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితారెడ్డి అన్నారు. బుధవారం నాగారం ప్రభుత్వ ప్రైమరీ పాఠశాలను పరిశీలించారు. మధ్యాహ్న భోజనం తీరు, విద్యాబోధన, గదులు, టాయ్‌లెట్స్ తదితర సమస్యలు ఏమైనా ఉన్నాయా అని విద్యార్థులను, ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ నాగారం ఒక్క పాఠశాలనే కాదు.. రాష్ట్రం మొత్తం విద్యావ్యవస్థను కాంగ్రెస్ ప్రభుత్వం భ్రష్టుపట్టించిందని అన్నారు. నాగారం పాఠశాలలో విద్యార్థులు కూర్చోవడానికి తగిన ఫర్నీచర్ ఉండగా.. నేలపై ఎందుకు కూర్చోబెడుతున్నారని మండిపడ్డారు. పాండు యాదవ్,వెంకటేశ్వర్‌రెడ్డి, రాజునాయక్, లింగం, డి.శ్రీనివాస్, నవీన్, జాన్‌రెడ్డి, కె.ప్రభాకర్, లతీఫ్‌ఖాన్, ఎం.రాఘవేందర్‌రెడ్డి, శివ పాల్గొన్నారు.



చేవెళ్ల ఆర్డీవో కార్యాలయం వద్ద బాధితులు

భూములు కోల్పోతున్న రైతులకు పరిహారం చెల్లించాలి

చేవెళ్ల, ఆగస్టు 13(ఆంధ్రజ్యోతి): శంకర్‌పల్లి మండల పరిధిలోని మోకిల గ్రామంలో గల సర్వేనెంబర్ 96లో భూములు కోల్పోతున్న రైతులకు వెంటనే పరిహారం అందించాలని బాధిత రైతులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మోకిలలోని రైతుల భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకుని హెచ్ఎండీఏకు అప్పగించింది. అయితే, అందులో ఖరీజు ఖాతా కలిగిన కొంతమంది రైతులకు ప్రభుత్వం 600 గజాల స్థలం ఇచ్చింది. అదే ఖరీజు ఖాతా కలిగిన మిగతా 30 మంది రైతులకు ఎటువంటి పరిహారం ఇవ్వలేదని బాధిత రైతులు తెలిపారు. ఈమేరకు చేవెళ్ల ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో చంద్రకళను కలిసి వినతిపత్రం అందించారు. తమకు న్యాయం చేయాలని ఆర్డీవోను కోరారు. సానుకూలంగా స్పందించి భూములకు సంబంధించిన పత్రాలు సమర్పిస్తే విచారణ చేసి న్యాయం చేస్తామని ఆర్డీవో హామీ ఇచ్చారని రైతులు పేర్కొన్నారు. ఎర్రోళ్ల శివయ్య, నరేంద్ర, కృష్ణ, శివశంకర్, నర్సింలు, శ్రీమంత్, పోచమ్మ, లక్ష్మయ్య, అశోక్ ఉన్నారు.

16 నుంచి కేవీపీఎస్ బస్తీబాట

ఇబ్రహీంపట్నం, ఆగస్టు 13(ఆంధ్రజ్యోతి): ఈనెల 16 నుంచి 30 వరకు దళిత బస్తీల్లో సమస్యలు తెలుసుకునేందుకు బస్తీబాట కార్యక్రమం చేపడుతున్నట్లు కేవీపీఎస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బి.సామేల్, ఎం.ప్రకాశ్‌కారత్‌లు తెలిపారు. బుధవారం ఇబ్రహీంపట్నంలో కేవీపీఎస్ జిల్లా వర్క్‌షాప్ నిర్వహించారు. వారు మాట్లాడుతూ నేటికీ గ్రామాల్లో అంటరానితనం, కుల వివక్ష కొనసాగుతోందని ఆందోళన వెలిబుచ్చారు. ఎస్సీ ఎస్టీ బ్యాక్‌లాగ్ పోస్టులు 25 ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్నాయన్నారు. నాయకులు మనోహర్, వెంకటేష్, ఆనంద్ తదితరులున్నారు.

ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలి

పరిగి, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి): గణేశ్ ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలని పరిగి పట్టణ ఉత్సవ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు సోమరాము, ముకుంద నాగేశ్వర్ కోరారు. వినాయక ఉత్సవాలపై బుధవారం లక్ష్మీనరసింహాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈనెల 27న వినాయకచవితి ఉందని, నిమజ్జనం సెప్టెంబర్ ఆరున నిర్వహించాలని సూచించారు. సమావేశంలో ఉత్సవ కమిటీ సభ్యులు ఎస్పీ బాబయ్య, జి.అశోక్, ప్రవీణ్, పెంటయ్య, టి.విజయ్‌కుమార్, బి.రాంచందర్, డి.శ్రీశైలం, బాలకిష్టారెడ్డి, రాజు, కిషన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

అవకాశాలను అందిపుచ్చుకోవాలి

- తెలంగాణ ఉన్నత విద్యామండలి చైర్మన్ బాలకిష్టారెడ్డి



బాలకిష్టారెడ్డికి పుష్పగుచ్ఛం అందిస్తున్న విద్యార్థిని

మొయినాబాద్ రూరల్, ఆగస్టు 13(ఆంధ్యజ్యోతి): విద్యార్థులు, యువత అవకాశాలను అందిపుచ్చుకోవాలని, ఇంజనీరింగ్ విద్యార్థులు భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని తగిన ప్రణాళికతో ముందుకు సాగాలని తెలంగాణ ఉన్నత విద్యామండలి చైర్మన్, ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి అన్నారు. మొయినాబాద్ మున్సిపల్ పరిధి ఎన్కేపల్లి రెవెన్యూలోని జేబీఐఈటీ ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ మొదటి సంవత్సరంలో ప్రవేశం పొందిన నూతన విద్యార్థులకు ఓరియెంటేషన్‌డే కార్యక్రమం బుధవారం క్యాంపస్ ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు ఇన్నోవేషన్, టెక్నాలజీ, స్టార్టప్ వంటి రంగాల్లో అపారమైన అవకాశాలు ఏర్పడుతున్నాయని తెలిపారు.జేబీ విద్యాసంస్థల కార్యదర్శి జేవీ కృష్ణారావు మాట్లాడుతూ తమ విద్యాసంస్థలో చదివినవారు నేడు దేశ, విదేశాల్లో స్థిరపడ్డారని గుర్తుచేశారు. నగరంలోని ఇస్కాన్‌టెంపుల్ ప్రతినిధి సోనార్ గౌరంగాదాస్, జేబీ విద్యాసంస్థల డైరెక్టర్ సంజయ్, ప్రిన్సిపాళ్లు కృష్ణమాచారి, సుమగ్న పట్నాయక్, డీన్‌లు, హెచ్ఓడీలు అధ్యాపకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీనియర్ విద్యార్థులతో మా విద్యా సంస్థను ర్యాగింగ్ ముక్త క్యాంపస్‌గా నిలబెడతామంటూ ర్యాగింగ్‌కు వ్యతిరేక ప్రతిజ్ఞ చేయించారు.



రేషన్‌కార్డులు పంపిణీ చేస్తున్న అధికారులు, నాయకులు

అర్హులందరికీ సంక్షేమ ఫలాలు

ఘట్‌కేసర్ రూరల్, ఆగస్టు 13(ఆంధ్రజ్యోతి): అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని కీసరగుట్ట ఆలయ కమిటీ డైరెక్టర్ సామల అమరేందర్ అన్నారు. బుధవారం ఘట్‌కేసర్ మున్సిపాలిటీ ఎదులాబాద్ వార్డు కార్యాలయం వద్ద లబ్ధిదారులకు రేషన్‌కార్డులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం కృషిచేస్తుందని పేర్కొన్నారు. ఇచ్చిన హామీలను నెరవేర్చిన ఘనత సీఎం రేవంత్‌రెడ్డికే దక్కిందన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కందుల కుమార్, నాయకులు బింగి రాజేందర్‌గౌడ్, మెట్టు రమేష్, జవ్వాజీ సత్తయ్య, రాజిరెడ్డి, ఓంప్రకాష్, జూనియర్ అసిస్టెంట్ విఠల్ పాల్గొన్నారు.

దాతల సహకారం అభినందనీయం

దోమ, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి): దాతల సహకారం అభినందనీయమని ఎంఈవో వెంకట్ అన్నారు. దోమ మండలంలోని ఐలాబాద్ ప్రాథమిక పాఠశాలలో బుధవారం గ్రామానికి చెందిన వర్థ్య సురేశ్ టీవీ, వాటర్ బాటిల్స్, ప్లేట్స్, ప్లే కిట్స్‌ను అందించారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు సాయమందించడం హర్షనీయం అన్నారు. విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత స్థానాలకు చేరుకోవాలన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు అమర్‌నాథ్, సీఆర్‌పీ రఘుసింగ్, వర్థ్య సురేశ్, అంగోతు రాజు పాల్గొన్నారు.

ఆలయ ధర్మకర్త నర్సింహులుకు నివాళి



ఆలయ ధర్మకర్త వర్ధంతిలో ధర్మకర్తలు, పురోహితులు

కొడంగల్, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి): పేదల తిరుపతిగా పేరొందిన శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయ ధర్మకర్త నందారం మిడిదొడ్డి నర్సింహులు గుప్త 45వ వర్ధంతిని నిర్వహించారు. బుధవారం ఆలయ ప్రాంగణంలో ఆలయ ధర్మకర్తలు, పురోహితులు ఆయన విగ్రహానికి నివాళులు అర్పించారు. అంతకు ముందు ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు.

సమ్మేళనాన్ని విజయవంతం చేయాలి

వికారాబాద్, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి): తాండూరు పట్టణంలో ఆగస్టు 15న తలపెట్టిన ఆర్యవైశ రాజకీయ, చైతన్య ఆత్మీయ సమ్మేళనానికి ఆర్యవైశ్యులు పెద్ద ఎత్తున తరలి వచ్చి విజయవంతం చేయాలని ఆర్యవైశ్య సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మాలే లక్ష్మణ్ కోరారు. ఆర్యవైశ్య మహాసభ, మహిళా సంఘం, యువజన సంఘం, వాసవి సేవాదళ్ సంయుక్తంగా నిర్వహిస్తున్న ఈ సమ్మేళనానికి రాష్ట్ర ప్రతినిధులు హాజరవుతున్నారని తెలిపారు. మధ్యాహ్నం ఒంటిగంటకు తాండూరులోని ఆర్యవైశ్య ఓపెన్ ఆడిటోరియయంలో కార్యక్రమం ఉంటుందని పేర్కొన్నారు.

వివాహ వేడుకలో త్రిపుర మాజీ గవర్నర్



వివాహవేడుకలో బండారు దత్తాత్రేయ, తదితరులు

ఘట్‌కేసర్ రూరల్, ఆగస్టు 13(ఆంధ్రజ్యోతి): ఘట్‌కేసర్ సింగిల్ విండో మాజీ చైర్మన్ గొంగళ్ల స్వామి మనవడు మధుసూదన్, ప్రజ్ఞ వివాహ వేడుకకు త్రిపుర మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. అవుశాపూర్‌లోని రాక్ ఎన్‌క్లేవ్‌లో బుధవారం జరిగిన వివాహ వేడుకకు ఎంపీ ఈటల రాజేందర్, మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్‌రెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేష్‌యాదవ్, మాజీ ఎంపీపీ ఏనుగు సుదర్శన్‌రెడ్డి హాజరయ్యారు. కార్యక్రమంలో ఇస్మాయిల్‌ఖాన్‌గూడ మాజీ సర్పంచ్‌లు గొంగళ్ల మాధవీబాలేష్, ఓరుగంటి వెంకటేష్‌గౌడ్, మాజీ కౌన్సిలర్లు గొంగళ్ల మహేష్ పాల్గొన్నారు.

పేదల సంక్షేమానికి పోరాటం

నవాబుపేట, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి): పేదల సంక్షేమానికి పోరాటం చేస్తామని సీపీఐ డివిజన్ కార్యదర్శి గోపాల్‌రెడ్డి అన్నారు. బుధవారం విలేకరులతో మాట్లాడుతూ విద్య, వైద్యం ప్రజలకు ఉచితంగా అందాలని 30 ఏళ్లుగా కమ్యూనిస్టు పార్టీలో కొనసాగుతున్నానని తెలిపారు. ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై ఎప్పటికప్పుడూ పోరాటం చేస్తూ ప్రజలకు అండగా ఉంటున్నామన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాల అభ్యున్నతికి పాటుపడుతున్నట్లు తెలిపారు.

ప్రజల్లో కాంగ్రెస్‌కు ఆదరణ

కులకచర్ల, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి): ప్రజల్లో కాంగ్రెస్‌కు మంచి ఆదరణ లభిస్తున్నదని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు, మార్కెట్ కమిటీ చైర్మన్ బీఎస్ ఆంజనేయులు అన్నారు. బుధవారం మండలంలోని కాంగ్రెస్ చెల్లాపూర్ గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఆంజనేయులు ఎన్నికయ్యారు. కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షుడు భీమ్‌రెడ్డి, సొసైటీ చైర్మన్ మొగులయ్య, మాజీ ఎంపీపీ అంజిలయ్యగౌడ్, కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి గోపాల్‌నాయక్, వెంకటయ్యగౌడ్, రాంచంద్రయ్య, కృష్ణయ్య పాల్గొన్నారు.

సంకీర్తనలతో భక్తిమార్గం వైపు

నవాబుపేట, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి): రాకంచెర్ల వెంకట్‌దాస్ సంకీర్తనలు ప్రజలను భక్తి మార్గం వైపు నడిపించేందుకు దోహదపడుతున్నాయని జీఎంకే ఫౌండేషన్ చైర్మన్ మణికంఠ, ఆదిలీల ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ ఆదినారాయణ అన్నారు. బుధవారం మండలంలోని మాదిరెడ్డిపల్లి గ్రామంలో భజనలు, కీర్తనలు ఆలపించారు. చిన్నప్పటి నుంచి భక్తి మార్గాన్ని అలవాటు చేసుకోవాలని సూచించారు.

ఒకే ఈతలో రెండు లేగదూడలు



కులకచర్ల, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని ఘనాపూర్ గ్రామంలో ఒకే ఈతలో ఆవుకు రెండు లేగదూడలు జన్మించాయి. గ్రామానికి చెందిన రైతు కొండ నర్సయ్యకు చెందిన జెర్సీ ఆవు బుధవారం ఆడ, మగ దూడలకు జన్మనిచ్చింది. జెర్సీ ఆవు ఈతలో ఒక్క లేగకు జన్మనిస్తుంది. రెండు దూడలు జన్మించడం అరుదుగా కన్పిస్తుంది.

అప్రమత్తంగా ఉండాలి

మరో మూడు రోజులు భారీ వర్షాలు
అత్యవసరమైతేనే బయటకు రావాలి



ఘట్‌కేసర్ రూరల్: సమావేశంలో మాట్లాడుతున్న తహసీల్దారు రజిని

ఘట్‌కేసర్ రూరల్/కొడంగల్ రూరల్/దోమ/పెద్దేముల్/చౌడాపూర్/కోట్‌పల్లి/పరిగి/వికారాబాద్, ఆగస్టు 13(ఆంధ్రజ్యోతి): భారీ వర్షాలు కురుస్తున్నందున నేటి నుంచి మూడు రోజులపాటు అప్రమత్తంగా ఉండాలని ఘట్‌కేసర్ తహసీల్దార్ రజిని అధికారులను ఆదేశించారు. బుధవారం తహసీల్దార్ కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. మూడు రోజులపాటు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణశాఖ హెచ్చరించిన నేపథ్యంలో చెరువులు, కుంటలు, వాగుల వద్దకు ప్రజలు వెళ్లకుండా చూడాలన్నారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని, ప్రజలు అసవరమైతే తప్ప బయటకు రావొద్దన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ రాజేందర్, ఘట్‌కేసర్ సీఐ బాలస్వామి, పోచారం ఐటీ కారిడార్ ఎస్‌ఐ నాగేశ్వర్‌రావు, తదితరులు ఉన్నారు. రైతులు పొలాల్లో విద్యుత్ మోటార్ల వద్ద జాగ్రత్తగా ఉండాలని, కరెంట్ స్తంభాలు, వైర్లను ముట్టుకోవద్దని కొడంగల్ తహసీల్దార్ విజయ్‌కుమార్ సూచించారు. పాత భవనాల్లో ఉండొద్దని, సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని దోమ తహసీల్దార్ గోవిందమ్మ పేర్కొన్నారు. అత్యవసర సహాయానికి 7995061178 నంబర్‌లో సంప్రదించాలని పెద్దేముల్ తహసీల్దార్ వెంకటేశ్ ప్రసాద్ కోరారు. భారీ వర్షాలు కురుస్తున్నాయని ప్రజలు, అధికారులు అప్రమత్తంగా ఉండాలని చౌడాపూర్ రెవెన్యూ అధికారులు, కోట్‌పల్లి తహసీల్దార్ శ్రీనివాస్, పరిగి తహసీల్దార్ వెంకటేశ్వరి కోరారు. ప్రభుత్వం రెడ్ అలర్ట్ జారీ చేసిందని, లోతట్టు ప్రాంతాలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేసేందుకు సిబ్బందిని ఏర్పాటు చేసినట్లు వికారాబాద్ మునిసిపల్ కమిషనర్ జాకీర్‌అహ్మద్ తెలిపారు. కలెక్టర్ ఆదేశాల మేరకు కంట్రోల్‌రూమ్ (93982 27053) ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యం



మేడ్చల్: ప్రతిజ్ఞ చేస్తున్న అదనపు కలెక్టర్లు, జిల్లా అధికారులు

మేడ్చల్/పరిగి/కులకచర్ల/దుద్యాల/బొంరాస్‌పేట్/మేడ్చల్ టౌన్/తాండూరు, ఆగస్టు 13(ఆంధ్రజ్యోతి ప్రతినిధి): డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యమని, సమాజంలో మత్తు పదార్థాల వినియోగాన్ని అరికట్టాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిదని అదనపు కలెక్టర్లు రాధికా గుప్త, విజయేందర్‌రెడ్డి అన్నారు. నషా ముక్త భారత్ అభియాన్‌లో భాగంగా బుధవారం కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్లు, డీఆర్‌ఓ హరిప్రియ, జేఎల్‌బీ హరిప్రియ, కలెక్టరేట్ పరిపాలనాధికారి రామ్మోహన్, జిల్లా సంక్షేమాధికారి శారత, కమ్యూనిటీ ఎడ్యుకేటర్ విజయ, వివిధ శాఖల సిబ్బందితో కలిసి మాదక ద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ చేయించారు. మాదకద్రవ్యాల అక్రమ రవాణాపై 1908 టోల్‌ఫ్రీ నంబర్‌కు తెలియజేయాలని కోరారు. అలాగే పరిగిలో మోటారు వెహికిల్ ఇన్‌స్పెక్టర్ వీరేంద్రనాయక్ ఆధ్వర్యంలో పరిగి ఆర్టీఏ కార్యాలయంలో ప్రతిజ్ఞ చేశారు. కులకచర్ల బాలుర ఉన్నత పాఠశాల, శ్రీ రామలింగేశ్వర కళాశాల, దుద్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, హకీంపేట్ జూనియర్ కళాశాల, బొంరాస్‌పేట్ మండలం ఏర్పుమళ్ల ప్రాథమికోన్నత పాఠశాల, తాండూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో విద్యార్థులకు మాదకద్రావ్యాలతో వచ్చే అనర్థాలపై అవగాహన కల్పించారు. తాండూరు మార్కెట్ కమిటీ ఆవరణలో అధికారులు, పాలకవర్గ సభ్యులు, మేడ్చల్‌లో ఆర్టీసీ డిపో మేనేజర్ సుధాకర్ ఆధ్వర్యంలో కార్మికులు ప్రతిజ్ఞ చేశారు.



పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి, తదితరులు

జాతర వాల్ పోస్టర్ ఆవిష్కరణ

బషీరాబాద్, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి): మండలంలోని నీళ్లపల్లి ఏకాంబర రామలింగేశ్వరాలయం జాతర ఉత్సవాల వాల్ పోస్టర్‌ను ఎమ్మెల్యే బుయ్యని మనోహరొరెడ్డి, చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య బుధవారం ఆవిష్కరించారు. ఈ నెల 17 నుంచి 19వ ఉత్సవాలు కొనసాగనున్నాయి. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ తాత్కాలిక చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, నిర్వాహకులు రుక్మారెడ్డి, కాంగ్రెస్ నాయకులు శంకరప్ప, సతీష్‌కుమార్, సూర్యనాయక్, పెంటప్ప, బాబునాయక్, డి.వెంకటప్ప, తదితరులు పాల్గొన్నారు.

నకిలీ హాజరుకు చెక్!

(ఐదో పేజీ తరువాయి)

ఈజీఎస్ పనుల్లో క్షేత్రస్థాయిలో ఎలాంటి అక్రమాలు చోటు చేసుకోకుండా పకడ్బందీగా అమలు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ఎన్‌ఎంఎంఎస్ యాప్ తీసుకువచ్చింది. అయితే ఈ యాప్‌ను కూడా కొందరు దుర్వినియోగం చేస్తున్నట్లు గుర్తించారు. పంచాయతీ కార్యదర్శులు కొందరు విధులకు గైర్హాజరైనా పాత ఫొటోలను అప్‌లోడ్ చేస్తూ తమ హాజరు నమోదు చేసుకున్న విషయం తెలిసిందే. అదే తరహాలో కొందరు ఉపాధి కూలీల హాజరు నమోదు చేసుకున్నట్లు గుర్తించగా, కొందరు ఫీల్డ్ అసిస్టెంట్లు కూలీలు పనులకు హాజరు కాకపోయినా పనులకు వచ్చినట్లుగా యాప్‌లో అప్‌లోడ్ చేసినట్లు అధికారులు గుర్తించారు.

అక్రమాలకు అడ్డుకట్ట వేయాలనే

ఉపాధి హామీ పనుల్లో అక్రమాలకు చెక్ పెట్టాలనే లక్ష్యంతోనే రాష్ట్ర ప్రభుత్వం ఈకేవైసీ హాజరు విధానం అమల్లోకి తీసుకువచ్చేందుకు రంగం సిద్ధం చేస్తోంది. కొత్త హాజరు విధానం అమల్లోకి వస్తే నకిలీ హాజరు నమోదుకు అడ్డుకట్టపడనుంది. అంతే కాకుండా వేతనాల చెల్లింపుల్లో పారదర్శకత ఏర్పడనుంది. నిర్దేశించిన సమయం పని చేసిన కూలీలకే వేతనం లభించనుంది.

భారీ వర్షాలపై రెడ్ అలర్ట్

(ఐదో పేజీ తరువాయి)

కలెక్టర్.. ఉపాధ్యాయులు మాత్రం పాఠశాల విధులకు హాజరు కావాలని స్పష్టం చేశారు. విద్యార్థులు మాత్రం హాజరు కావద్దన్నారు. ఈ సమాచారం వారి తల్లిదండ్రులకు తెలియజేయాలని సూచించారు. పాత భవనాలు ఉన్న చోట అప్రమత్తంగా ఉండాలని, విద్యుత్ షార్ట్ సర్క్యూట్ జరగకుండా, పాఠశాలల ఆవరణల్లో నీరు నిలువకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. అన్ని పాఠశాలల్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించాలని, ఇందుకు సంబంధించిన ఏర్పాట్లను గురువారం పూర్తి చేసుకోవాలని ఆయన సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ నంబర్లు 7995061192, 08416 235291కు ఫోన్ చేయాలన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు లింగ్యానాయక్, సుధీర్, సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, అసిస్టెంట్ కలెక్టర్ హర్ష్ చౌదరి, ఆర్డీవో వాసుచంద్ర, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా ఏర్పాట్లు

జిల్లాలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు తగిన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం కలెక్టరేట్ కార్యాలయం ఆవరణలో జరుగనున్న కార్యక్రమానికి సంబంధించి గ్రౌండ్‌ను సిద్ధం చేయాలని సూచించారు. భారీ వర్షాల కారణంగా 18న జరగాల్సిన ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.



స్వాతంత్ర్య వేడుకలకు ఏర్పాట్లను పరిశీలిస్తున్న కలెక్టర్ ప్రతీక్‌జైన్, అధికారులు

డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం

డ్రగ్స్ రహిత సమాజాన్ని లక్ష్యంగా పెట్టుకున్న ప్రభుత్వ సంకల్పంలో భాగస్వాములం కావాలని కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లో జిల్లా అధికారులతో కలిసి ప్రతిజ్ఞ చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ డ్రగ్స్ అమ్మకం, కొనుగోలు, అక్రమ రవాణా చేసే వ్యక్తుల సమాచారాన్ని సంబంధిత అధికారులకు అందించాలన్నారు.

దంచికొట్టిన వాన

(ఐదో పేజీ తరువాయి)

రోడ్డు, వట్టిమీనపల్లి నుంచి నవాబుపేట వరకు రోడ్డు బురదమయంగా మారడంతో ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదు. ధారూరు మండలంలో కుండపోత వాన కురిసింది. సాయంత్రం వరకు మేఘావృతమైన వాతావరణం ఒక్కసారిగా కుంభవృష్టిలా వాన పడింది. దీంతో ధారూరు బస్‌స్టేషన్ ఆవరణ వరద నీటితో నిండింది.



వరద నీటిలో ధారూరు బస్‌స్టేషన్



పరిగి-నస్కల్ మధ్య రోడ్డుపై నుంచి ప్రవహిస్తున్న వాగును పరిశీలిస్తున్న అధికారులు, పోలీసులు

నాపరాళ్ల గనుల్లో వర్షం నీరు

నాలుగైదు రోజులుగా కురుస్తున్న వర్షాలకు బషీరాబాద్ మండలంలోని నాపరాళ్ల గనుల్లోకి భారీగా వరద చేరింది. నవాల్గ, మాసన్‌పల్లి, కొర్విచెడ్, జీవన్గి, క్యాద్గీరా, ఎక్మాయి తదితర గ్రామాల శివారులోని నాపరాళ్ల గనుల్లో తవ్వకాలు పూర్తిగా నిలిచిపోయాయి. ఆయా ప్రాంతాల్లోని గనులు నీటితో నిండి నీటి కుంటలను తలపిస్తున్నాయి. దీంతో వందలాది గని కార్మికులు ఉపాధి కోల్పోయి రోడ్డున పడాల్సి వచ్చింది.

పరిగి - నస్కల్ మధ్య రాకపోకలు బంద్...

పరిగి ప్రాంతంలో బుధవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి వాగు వంకలు పొంగిపొర్లుతున్నాయి. పరిగి - నస్కల్ గ్రామాల మధ్య రోడ్డుపై ఉన్న వాగు పొంగి పొర్లుతోంది. దీంతో పరిగి - వయా నస్కల్ వికారాబాద్‌ల మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. పరిగిలో పట్టణంలోని హైదరాబాద్ రోడ్డులో భవానీ హోటల్ వద్ద రోడ్డుపై భారీగా వరద నిలిచింది. పలుకాలనీల్లో ఇళ్ల మధ్య నీరు నిలువడంతో ఇబ్బందులు పడ్డారు. నస్కల్ వాగును పరిగి తహసీల్దార్ వెంకటేశ్వరి, సీఐ శ్రీనివాస్ రెడ్డి, మునిసిపల్ కమిషనర్ వెంకటయ్య పర్యవేక్షించారు. వాహనాలు, జనం అటువైపు వళ్లకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నామని అధికారులు తెలిపారు.

బీజేపీ ఆధ్వర్యంలో తిరంగా యాత్ర



దాదాపూర్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు

దోమ, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి): స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం బీజేపీ నాయకులు తిరంగా యాత్ర నిర్వహించారు. మండలంలోని దాదాపూర్ గ్రామం నుంచి మల్లెపల్లి, అయినాపూర్, పాలెపల్లి, దోమ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు బొంగు మల్లేశం, జిల్లా అధికార ప్రతినిధి కంకల్ రవీందర్, ప్రధాన కార్యదర్శులు దోమ నర్సింహులు, ప్యాట అశోక్, మండల ఉపాధ్యక్షుడు ఎన్.సత్యం, ఐ.శివకుమార్, నీలి శ్రీశైలం, కాశయ్య, వెంకటేశ్, శ్రీశైలం, శ్రీకాంత్, శ్రీధర్, నర్సింహులు, వెంకట్‌రాములు, మైపాల్, బాలు, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు షూ పంపిణీ

బషీరాబాద్, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి): బషీరాబాద్ ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు బుధవారం మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షుడు వెంకటేష్ మహరాజ్ సొంత ఖర్చులతో షూ పంపిణీ చేశారు. స్థానిక ఉపాధ్యాయుల కోరిక మేరకు కొనుగోలు చేసి అందజేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం సాహిదాబేగం, ఏఎంసీ డైరెక్టర్ మునీర్, మాజీ ఎంపీటీసీ నరేష్‌చౌహాన్, తదితరులున్నారు.



చంద్రశేఖర్ రెడ్డిని సన్మానిస్తున్న నాయకులు

సైనికులను గౌరవించాలి

మేడ్చల్ టౌన్, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి): సైనికులను ప్రతి ఒక్కరూ గౌరవించాలని బీజేపీ మేడ్చల్ మున్సిపల్ అధ్యక్షురాలు శైలజ హరినాథ్ అన్నారు. ఆర్మీలో పని చేస్తూ ఇటీవల పదవీ విరమణ పొందిన చంద్రశేఖర్‌రెడ్డిని బుధవారం సన్మానించారు. కార్యక్రమంలో యువమోర్చ నాయకుడు రాగం అర్జున్, నాయకులు వంశి, సర్వేశ్వర్ రెడ్డి, సంతోష్ పాల్గొన్నారు.

ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

కీసర, ఆగస్టు 13(ఆంధ్రజ్యోతి): నాగారం మున్సిపల్ పరిధిలోని రాంపల్లి దాయరలోని జూబ్లీహిల్స్ పబ్లిక్ స్కూల్‌లో బుధవారం ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు నిర్వహించారు. విద్యార్థులు రాధా, కృష్ణుల వేషధారణలో అలరించారు. ఉట్టి కొట్టే కార్యక్రమంలో పాల్గొని సందడి చేశారు.



రైతు బీమాకు దరఖాస్తు చేసుకోవాలి

బొంరాస్‌పేట్, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి): రైతు బీమాకు దరఖాస్తు చేసుకోవాలని ఏడీఏ శంకర్‌రాథోడ్ అన్నారు. బుధవారం మండలంలోని రేగడిమైలారంలో వ్యవసాయ అధికారులు స్వీకరిస్తున్న రైతు బీమా దరఖాస్తులను పరిశీలించారు. పట్టాదారు పాసుపుస్తకం కలిగి ఉండి 18 నుంచి 59 ఏళ్ల మధ్య వయసు కలిగిన రైతులు దరఖాస్తు చేసుకోవాలన్నారు. దరఖాస్తు ఫారం, రైతు ఆధార్‌కార్డు, నామినీ ఆధార్‌కార్డు, బ్యాంకు ఖాతా జిరాక్స్‌లను ఏఈవోలకు అందించాలని కోరారు.

రోడ్డుపై నీటి తొలగింపు

బంట్వారం, ఆగస్టు 13(ఆంధ్రజ్యోతి): భారీ వర్షాలకు మండలంలోని బోపునారం గ్రామంలోని ప్రధాన రహదారిపై గుంతల్లో నీరు నిలిచింది. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. గమనించిన మాజీ ఎంపీపీ ప్రభాకర్, మాజీ ఉప సర్పంచ్ మహిపాల్ స్వయంగా ముందుకు వచ్చి రోడ్డుపై నిల్వ ఉన్న నీటిని తొలగించారు.

క్రైం కార్నర్

హత్య కేసులో ఇద్దరికి జీవిత ఖైదు

వికారాబాద్, ఆగస్టు 13(ఆంధ్రజ్యోతి): వికారాబాద్‌లో 2012లో చోటు జరిగిన దారుణ హత్య కేసులో ఇద్దరు నిందితులకు జీవిత ఖైదు విధిస్తూ జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి బుధవారం తుది తీర్పు వెల్లడించాలని ఎస్పీ నారాయణ రెడ్డి తెలిపారు. వికారాబాద్ బీటీఎస్ కాలనీకి చెందిన మిర్యాల భాగ్యలక్ష్మిని ఆమె భర్త మిర్యాల రాజు, అతని పెదనాన్న కుమారుడు మల్లేశం వైర్‌తో గొంతు నులిమి హత్య చేశారు. మద్యానికి బానిసైన రాజు తన ఇంటిని అమ్మాలని పట్టుబడగా, భార్య అడ్డుకోవడంతో ఆమెను హత్య చేసినట్లు దర్యాప్తులో తేలింది. మృతురాలి తల్లి కుర్వ కిష్టమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదైంది. అప్పటి సీఐ లచ్చిరామ్ నేతృత్వంలో దర్యాప్తు జరిగింది. కోర్టు ఇద్దరు నిందితులను దోషులుగా తేల్చి ఒక్కొక్కరికి జీవిత ఖైదుతో పాటు రూ.5 వేలు జరిమానా విధించింది. సమర్థవంతంగా వాదనలు వినిపించిన పబ్లిక్ ప్రాసిక్యూటర్ సుధాకర్ రెడ్డి, మొదటి దర్యాప్తు అధికారి లచ్చిరామ్, అప్పటి ఎస్‌ఐ శ్రీనివాస్, ప్రస్తుత డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, టౌన్ ఇన్‌స్పెక్టర్ భీమ్‌కుమార్, కోర్టు డ్యూటీ ఆఫీసర్ నరేందర్, లైజన్ ఆఫీసర్ వీరన్నను ఎస్పీ అభినందించారు.

చైన్ స్నాచింగ్‌కు యత్నించిన వ్యక్తికి 18 నెలలు..

కులకచర్ల, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి): మహిళా మెడలో నుంచి బంగారు గొలుసు లాక్కెళ్లేందుకు యత్నించిన వ్యక్తికి పరిగి జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ ఇన్‌చార్జి న్యాయమూర్తి శ్రీరాములు 18 నెలల జైలు శిక్ష విధిస్తూ బుధవారం తీర్పునిచ్చారు. 2024 సెప్టెంబర్ 22న కులకచర్ల గ్రామానికి చెందిన మల్లిపెద్ది రత్నమాల ఉదయం తన కిరాణా షాపులో కూర్చొని ఉంది. స్కూటీపై ఇద్దరు వ్యక్తులు వచ్చి రోడ్డుపై ఆగారు. ఓ వ్యక్తి దుకాణం దగ్గరికి వచ్చి సిగరెట్లు కావాలని అడిగాడు. సిగరెట్లు ఇస్తుండగా ఆమె మెడలో ఉన్న బంగారు గొలుసు లాక్కునే ప్రయత్నం చేశాడు. ఆమె అవరడంతో ఇద్దరు అక్కడి నుంచి పారిపోయారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు అప్పట్లో ఎస్సై అన్వేష్‌కుమార్‌రెడ్డి కేసు నమోదు చేశారు. ఇదే వ్యక్తి అప్పట్లో వికారాబాద్‌లో జరిగిన ఓ దొంగతనం కేసులో పట్టుబడ్డాడు. అతడు హైదరాబాద్ బండ్లగూడకు చెందిన ఎండీ జావీద్‌గా గుర్తించారు. కోర్టులో విచారణ కొనసాగగా రత్నమాల మెడలో నుంచి చైన్ దొంగిలించేందుకు యత్నించినట్లు రుజువు కావడంతో న్యాయమూర్తి తీర్పు వెల్లడించారు. అప్పట్లో పని చేసిన ఎస్సై అన్వేష్‌కుమార్‌రెడ్డి, ప్రస్తుత ఎస్సై రమేశ్‌కుమార్, కోర్టు కానిస్టేబుల్ వెంకటేశ్‌ను ఎస్పీ నారాయణరెడ్డి అభినందించారు.

రైలు కింద పడి వ్యక్తి ఆత్మహత్య

తాండూరు, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి): రైలు కింద పడి రిటైర్డ్ రైల్వే ఉద్యోగి ఆత్మహత్య చేసుకున్నాడు. బుధవారం ఈ ఘటన తాండూరు రైల్వే స్టేషన్‌లో జరిగింది. తెల్లవారుజామున కర్ణాటక నుంచి హైదరాబాద్ వస్తున్న బీజాపూర్ ప్యాసింజర్ వెళ్తుంది. రైల్వే స్టేషన్ ప్లాట్‌ఫారం చివరన జంగయ్య పట్టాలపై బోర్ల పండుకున్నారు. రైలు పైనుంచి వెళ్లడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న రైల్వే పోలీసులు అక్కడికి వెళ్లి పరిశీలించారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని తాండూరు ప్రభుత్వ జిల్లా ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని రైల్వే పోలీసులు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో కండక్టర్ మృతి

ఘట్‌కేసర్ రూరల్, ఆగస్టు 13(ఆంధ్రజ్యోతి): విధులు ముగించుకొని బైక్‌పై ఇంటికి వెళ్తున్న ఆర్టీసీ కండక్టర్‌ను గూడ్స్ ట్రాలీ డీ కొట్టడంతో మృతి చెందిన ఘటన ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. సీఐ బాలస్వామి తెలిపిన వివరాల ప్రకారం.. చెంగిచెర్ల డిపోలో కండక్టర్‌గా పని చేస్తున్న శివకుమార్ మంగళవారం రాత్రి తన బైక్‌పై ఇంటికి వెళ్తుండగా ఎన్‌ఎఫ్‌సీ నగర్ చౌరస్తా వద్ద ట్రాలీ డీ కొట్టడంతో తీవ్ర గాయాలయ్యాయి. చికిత్స నిమితం ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం మార్చురీకి తరలించి కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

మద్యం మత్తులో యువకుడి వీరంగం

ట్రాఫిక్ పోలీసులపై దాడికి యత్నం

ఘట్‌కేసర్ రూరల్, ఆగస్టు 13(ఆంధ్రజ్యోతి): తప్పతాగి ఓ యువకుడు విధి నిర్వాహణలో ఉన్న ట్రాఫిక్ పోలీసులపైకి దాడికి పూనుకున్నాడు. రోడ్డుపై ఇతరులకు ఇబ్బంది కలిగే విధంగా ప్రవర్తిస్తున్న తీరును ఫోన్‌లో చిత్రీకరిస్తున్న ఎస్సై, కానిస్టేబుల్‌పై విరుచుకుపడి వీరంగం సృష్టించాడు. పరిస్థితి విషమించటంతో చివరికి పోలీసులను రప్పించి యువకుడిని స్టేషన్‌కు తరలించారు. ట్రాఫిక్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. భువనగిరి జిల్లా జూలూరుకు చెందిన అజయ్‌రెడ్డి బుధవారం తప్పతాగి కారు నడుపుతూ.. పట్టణంలోని యంనంపేట్ చౌరస్తా వద్ద సిగ్నల్ లైన్ దాటి కారును ఆపడంతో అక్కడే విధులు నిర్వహిస్తున్న ట్రాఫిక్ కానిస్టేబుల్ కృష్ణ కారును వెనక్కి తీసుకోవాలని చెప్పాడు. దీంతో అజయ్‌రెడ్డి తనను వినక్కి జరగ మనటంపై అభ్యంతరం తెలుపుతూ కానిస్టేబుల్‌తో వాగ్వాదానికి దిగాడు. కారును చౌరస్తాపై నిలబెట్టి ఇతర వాహనాల రాకపోకలకు ఆటంకం కల్గించటంతోపాటు కానిస్టేబుల్ కృష్ణపై దాడికి పూనుకున్నాడు. గమనించిన ట్రాఫిక్ ఎస్సై విజయకృష్ణ సముదాయించినా వినకుండా వీరంగం సృష్టించాడు. ఫోన్‌లో వీడియో తీస్తుండగా లాక్కునే ప్రయత్నం చేశాడు. దుర్భాషలాడుతూ దాడికి దిగాడు. దీంతో ట్రాఫిక్ పోలీసులు స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వగా, ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు అజయ్‌రెడ్డిని పోలీస్టేషన్‌కు తరలించి దర్యాప్తు చేస్తున్నారు.

హోటల్ నిర్వాహకులపై యువకుల దాడి

ధారూరు, ఆగస్టు 13(ఆంధ్రజ్యోతి): తక్కువ నూనె వేసి నూడిల్స్ చేశారని హోటల్ నిర్వాహకులపై యువకులు దాడి చేసిన ఘటన మండల పరిధిలోని నాగారం గ్రామంలో బుధవారం జరిగింది. హోటల్ నిర్వాహకులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామంలో భారతమ్మ, అంజి దంపతులు హోటల్ నిర్వహిస్తున్నారు. కొంతమంది యువకులు వచ్చి నూడిల్స్ ఆర్డర్ ఇచ్చారు. అయితే నూనె తక్కువ వేసి నూడిల్స్ చేశారని నిర్వాహకులతో గొడవకు దిగారు. మద్యంమత్తులో ఉన్న యువకులు దంపతులిద్దరిపై దాడి చేసి గాయపరిచారు. సమాచారం అందుకున్న ఎస్‌ఐ రాఘవేందర్ సిబ్బందితో అక్కడికి వెళ్లి యువకులను అదుపులోకి తీసుకున్నారు. గాయపడిన ఇద్దరిని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

నాటకోపాధ్యాయులను ఆదుకోవాలి

బొంరాస్‌పేట్, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి): నాటకోపాధ్యాయులను ప్రభుత్వం ఆదుకోవాలని కడా ప్రత్యేకాధికారి వెంకట్‌రెడ్డి కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి తిరుపతిరెడ్డికి వినతిపత్రం అందించారు. బుధవారం బొంరాస్‌పేట్ మండలంలో పర్యటించిన తిరుపతిరెడ్డికి నాటకోపాధ్యాయులు వినతిపత్రం అందించారు. తమకు పింఛన్, ఇళ్లు, జీవిత బీమా, బస్‌పాస్ సౌకర్యం కల్పించాలని కోరారు. కార్యక్రమంలో మైసప్ప, మొగులప్ప, వెంకటయ్య, రాములు పాల్గొన్నారు.

108లో ప్రసవం.. తల్లీబిడ్డ క్షేమం

ధారూరు, ఆగస్టు13(ఆంధ్రజ్యోతి): పురిటి నొప్పులతో ఉన్న గిరిజన మహిళను 108లో తాండూరు ప్రభుత్వ అసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో అంబులెన్స్‌లో ప్రసవించింది. మండల పరిధిలోని రాంపూర్ తండాకు చెందిన మమత(24)కు బుధవారం పురిటినొప్పులు రావటంతో ధారూరు 108 అంబులెన్స్‌లో తాండూరు ఎంసీహెచ్‌కు తరలిస్తుండగా ప్రసవించింది. పుట్టిన ఆడ శిశువును, తల్లిని 108 టెక్నిషియన్ బి.శివకుమార్, పైలట్ బాలరాజ్ తాండూర్ మాతా శిశు ఆస్పత్రిలో చేర్పించారు. తల్లీ బిడ్డ ఆరోగ్యంగా ఉన్నారు.